అధికారులను, ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప రూరల్ సబ్ రిజిస్టర్ ఆఫీసులో విధులు నిర్వహిస్తూ అవినీతి అవకతవకలపై సస్పెండ్ అయిన సబ్ రిజిస్టర్ శ్యామలాదేవి ప్రభుత్వానికి సంబంధిం చిన రికార్డులు మరియు రిజిస్ట్రేషన్ సంబంధించిన నకళ్ళు ఈసీలకు సంబంధించి రూముకి సంబంధించిన తాళాలు ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్లకు అప్పగించకుండా రూరల్ రిజిస్టర్ ఆఫీస్ సిబ్బందికి మరియు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తూ ఉన్నది, ఇప్పటికే గత పది రోజులుగా నకళ్ళు ఈసీకి రికార్డుల కోసం సంబంధించిన రికార్డు రూమ్ తాళాలు లేక భూములు సంబంధించిన సమాచారం లేక రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ పది రోజులుగా తిరుగుతున్నారు. ఈ విషయంపై రూరల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఇన్చార్జులు ఏ సమాధానం చెప్పడం లేదు. పై అధికారులు ఆమె నుండి తాళాలు వెనక్కి తీసుకోవడంలో ఆలస్యం చేయకుండా వెంటనే సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని జిల్లా కార్యదర్శి కానగల మునెయ్య విలేకరుల సమావేశంలో తెలియజేశారు. అలాగే సస్పెండ్ అయిన సబ్ రిజిస్టర్ శ్యామలాదేవి మళ్లీ అదే సీట్లో వస్తుంది అందుకే తాళాలు ఇవ్వడం లేదంటూ తన అనుచరులతో ప్రచారం చేసుకుంటూ పైరవీలు కొనసాగించడం దారుణం అన్నారు. కావున ఇటువంటి అవినీతి అధికారులకు ఎక్కడా కూడా పోస్టింగ్ ఇవ్వకుండా పై అధికారుల చర్యలు తీసుకోవాలని వారు కోరారు, ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బందెల ఓబయ్య పాల్గొన్నారు.

సురక్ష ద్వారా వందశాతం ఆరోగ్య సంరక్షణ

విశాలాంధ్ర-వేంపల్లె: జగనన్న సురక్ష ద్వారా వందశాతం ఆరోగ్య సంరక్షణ లభిస్తుందని జెసిఎస్ జిల్లా కో ఆర్డినేటరు పోతుల శివారెడ్డి అన్నారు. వేంపల్లె మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్ష ద్వారా సుమారు ఏడు రకాల వైద్యసేవలు అందిస్తోందన్నారు. ఈ శిబిరం ద్వారా సీనియర్ వైద్యుల సలహాలు, ఉచిత మందులు, సంప్రదింపులు జరుపుతారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, వేంపల్లె జెసిఎస్ కన్వీనరు ఆర్ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, రామనరసింహారెడ్డి, ఆదినారాయణరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుబ్బరాయుడుకు పరామర్శ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం వీరన్నగట్టుపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు సుబ్బరాయుడును ఆ పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్, గండి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటస్వామి, ఈశ్వరయ్య, తిప్పారెడ్డి, మహబూబ్ షరీఫ్, గోటూరు నాగభూషణం, శివయ్య, భాస్కర్‌లు పరామర్శించారు. ఇటీవల సుబ్బారాయుడు అనారోగ్యానికి గురయ్యారు. ఈ నేపధ్యంలో వారందరూ వీరన్నగట్టుపల్లి వెళ్లి సుబ్బారాయుడిని పరామర్శించి ఆయురోగ్యాల క్షేమ సమాచారం గురించి తెలుసుకున్నారు.

వ్యవసాయ పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర-తొండూరు: వైఎస్సార్ జిల్లా ముద్దనూరు డివిజనల్ పరిధిలోని తొండూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పంటలను డిస్ట్రిక్ ప్రాజెక్టు మేనేజరు రామకృష్ణంరాజు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తొండూరులో వై జగన్‌మోహన్‌రెడ్డి ఎకరా బీడు భూమిలో కంది, ఆముదం, అలసంద, అనప, మొటిక, సజ్జ విత్తనాతో మోడల్ పంటలు వేశారు. దీని వల్ల రైతులకు మొక్కల విశిష్టత, ఉపయోగం తదితర అంశాల గురించి రామకృష్ణంరాజు వివరించారు. అలాగే తొండూరులో శివరాజారెడ్డి పొలంలో సాగు చేసిన ఏటీఎమ్ మోదటి, జనార్ధన్‌శెట్టి కాటన్ మోడల్ చూసి రైతు అనుభవాలు , దిగుబడి గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్‌సి చంద్రమౌళీశ్వరరెడ్డి, మోడల్ మేకర్ నూజహత్, మెటటార్ శిరీష; ఎంటి శ్రీనివాసులరెడ్డి, ఐవి రమణ, విజయ్‌కుమార్‌రెడ్డి, సుధీర్, ఎఫ్ఎస్ రమేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన కమిటీ సమావేశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలో బాల్య వివాహాలను నిర్మూలిం చేందుకు వీలుగా ప్రభుత్వ అధికారుల సారధ్యంలో ఏర్పాటైన కమిటీ సభ్యులు బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సమావేశం అయ్యా రు. మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తుండగా సభ్యులుగా ఎంపీడీవో రంతుల్లయ్య, ఎంఈవో శివప్రసాద్, ఏపీఎం జగదీశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రవీణ వ్యవహరిస్తున్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా వీరు చర్చించారు.

40శాతం సబ్సిడీ తో బుడ్డ శనగల విత్తనాల పంపిణి

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని చిన్నచెప్పలి గ్రామంలో నూతనంగా రైతు భరోసా కేంద్రం బుధవారం కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు తిరుపాళరెడ్డి ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రబి 2023 కు సంబందించి బుడ్డ శనగల విత్తనాల ను 40% సబ్సిడీతో రైతులకు వారి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలు నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ వి నరసింహారెడ్డి రైతులకు అందిస్తున్న సబ్సిడీ విత్తనాలపై సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఈ రబి సీజన్లో గతంలో కంటే ఎక్కువగా సబ్సిడీ 40% ఇవ్వడం జరిగింది. అలాగే ఎకరాకు 25 కేజీ విత్తనాల ను 40 కేజీ లకు పెంచి ఇవ్వడం జరుగుతుంది. కమలాపురం మండలం కు ప్రస్తుతం 3910 క్వింటాల్ శనగలు మంజూరు అయ్యాయని తెలిపారు.శనగలు క్వింటాల్ పూర్తి ధర 8100/- రూ సబ్సిడీ 3210/- రూ (40%సబ్సిడీ)రైతువాట 4860/- రూ.శనగలు కావలసిన రైతులు మీ పరిధిలోని రైతు భరోసా కేంద్రం సంప్రదించి పొందగలరు అలాగే రైతులు తమ వెంట పట్టాదార్ పాస్ బుక్ ఆధార్ కార్డు, సెల్ ఫోన్ తప్పనిసరిగా తీసుకెళ్లవలెను బయోమెట్రిక్ ద్వారా శనగల పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి జడ్పీటీసీ సుమిత్ర రాజశేఖరరెడ్డి మండల అధ్యక్షురాలు గండి భారతి మండల ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి తహసిల్దార్‌ని సరస్వతి, మండల అభివృద్ధి అధికారిని జ్యోతి,డీసీసీబీ వైస్ చైర్మన్ రాజుపాలెం ఎంవి సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి,చిన్న చెప్పలి సర్పంచ్, ఎంపీటీసీ .వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పోలీసు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత: ఎస్పీ

విశాలాంధ్ర-కడప : పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వారి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు రూపొందిస్తామని జిల్లా ఎస్.పి సిద్ధార్థ్ కౌశల్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీసు సంక్షేమ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం పోలీసు మరియు వారి కుటుంబాల సంక్షేమం కోసం ఎలాంటి సంక్షేమ చర్యలు అమలవుతున్నాయో సమీక్షించారు. వీటిని కొన సాగించడంతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. సిబ్బంది తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా ప్రతి శుక్రవారం 'గ్రీవెన్స్ డే' నిర్వహిస్తా మన్నారు. సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. సిబ్బంది తమ ఆరోగ్యం, కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్.పి సూచించారు. సమావేశంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఏ.ఆర్ డి.ఎస్.పి బి.రమణయ్య, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఐ లు వీరేష్, సోమశేఖర్ నాయక్, శ్రీశైలం రెడ్డి, ఆర్.ఎస్.ఐ రామ స్వామి రాజు, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్, పోలీ స్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పుశంకర్, పాల్గొన్నారు.

టియర్ గ్యాస్‌ను సమర్ధవంతంగా వినియోగించుకోవాలి : ఎస్పీ

అల్లరిమూకలను చెదరగొట్టడంలో టియర్ గ్యాస్ (భాష్ప వాయువు) కీలక పాత్ర పోషిస్తుందని, అవసరమైన సమయాల్లో టియర్ గ్యాస్ ను సమర్థవంతంగా వినియోగించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా ఎస్.పి సిద్ధార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో టియర్ గ్యాస్ పరికరాలు, షెల్స్ ను జిల్లా ఎస్.పి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణా రావు, ఏ.ఆర్ డి.ఎస్.పి బి.రమణయ్య, ఎస్.బి ఇన్స్పెక్టర్ యు.వెంకటకుమార్, ఆర్.ఐ వీరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుట్లంపల్లె చెరువును కాపాడండి

విశాలాంధ్ర-కడప రూరల్ : పుట్లంపల్లె చెరువులో సుమారు 5.87 ఎకరాలు భూమిని చుట్టూ ఫినిషింగ్ గోడ నిర్మించి ప్లాట్లు అమ్మేందుకు సిద్ధంగా ఉన్నదని సదరు స్థలము మైదుకూరు ఎమ్మెల్యే రఘురాం రెడ్డి ఆక్రమించిన స్థలము చెరువుకు సంబంధించిన స్థలమని తెలిపారు. కడప నగరానికి చుట్టుపక్కల ఉన్న చెరువులు, వంకలు, కాలువలు, కుంటలు కాపాడాలని పైస్థాయి నుంచి ఆదేశాలు అందాయని కడప మండల తాసిల్దార్ శివరామీరెడ్డి గారు కేవలం ప్రకటనలకే పరిమితము అయి పేదలు, సామాన్య ప్రజల సంబంధించిన స్థలాలు ఖాళీ చేయించిన వ్యక్తి అధికార పార్టీకి సంబంధించినటువంటి ధనవంతుల స్థలాలు జోలికి వెళ్లలేని దౌర్భాగ పరిస్థితి నెలకొందన్నారు. తాశిల్దార్ చూపించే వివక్షిత సరైనది కాదని అఖిలపక్ష పార్టీ నాయకులు ఆరోపించారు. చెరువులను కాపాడేవారు పుట్లంపల్లి చెరువును ఎందుకు కాపాడుకోలేకపోయారు. చెరువులో పట్టా స్థలం ఎలా వచ్చిందో విచారణ జరిపించాల్సిన బాధ్యత ఉన్నతాధికారుల పైన ఉన్నదని ఉన్నవానికి చట్టబద్ధత కల్పిస్తారా అధికార పార్టీ నాయకులకు ఊడిగం చేస్తున్న తాశిల్దారుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పుట్లంపల్లి చెరువును తక్షణమే రక్షించాలని,కాపాడాలని ఉన్నతాధి కారులకు అఖిల పక్ష కమిటీ విన్నవించింది. ఈపర్యటనలో సిపిఎం రాష్ట్ర నాయకులు నారాయణ, అన్వేష్, సిపిఐ నగర కార్యదర్శి వెంకటశివ, తిరుమలేశు, గుర్రప్ప, దబ్బు రాము,శ్రీనివాసులు, దస్తగిరి, దేవర కృష్ణ, ప్రసాద్,రసూల్ పాల్గొన్నారు.

21వరోజుకు చేరిన నిరాహారదీక్షలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు శివాలయం కూడలిలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో 200మందితో నిరాహారదీక్షలు. నేటి నిరాహారదీక్షలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య గారు,పురపాలక మాజీ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి,మాజీ వైస్ చైర్మన్ చౌడం వెంకట కొండయ్య,తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి గారు,తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు,మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారిపుల్లయ్య, రామసంజీవ రెడ్డి ,శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ,మాజీ సర్పంచ్లు వెలువలి ప్రతాపరెడ్డి , కాకిరెనిపల్లె మార్తల లక్ష్మీనారాయణ రెడ్డి, సోములవారిపల్లె సాంబశివుడు, తాళ్లమాపురం మాజీ ఎంపిటిసి వెంకట సుబ్బయ్య, రామాపురం మాజీ కోఆప్షన్ మెంబరు బోనం గురివిరెడ్డి నాయకులు నంద్యాల ఆనంద భార్గవ రెడ్డి , కట్టమీది మోహనరెడ్డి గారు,గోపవరం లక్ష్మణ్, రమణ, అంజి, నాయకులు నక్కలదిన్నె రమణారెడ్డి, రేగళ్లపల్లె భాస్కరరెడ్డి, చౌటపల్లె రమణారెడ్డి, చీమల రాజశేఖరరెడ్డి గారు, చౌదూరు వీరుడు, గూడా మల్లిఖార్జున, జిసి పుల్లయ్య, సొద్దలదిన్నె దస్తగిరి, రాచమళ్ళ శ్రీనివాసులరెడ్డి, మైనార్టీ నాయకులు బేపారి గౌస్ బాషా, గఫార్ అబ్దుల్ రసూల్ , ఖదిర్ పాల్గొన్నారు.

పేటీఎం యంత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో నగదు రహిత లావా దేవీల నిర్వహణకు అవసరమై న పేటీఎం యంత్రాలను గ్రా మ పంచాయతీ కార్యదర్శులకు బుధవారం ఎంపీడీవో రంతుల్ల య్య అందజేశారు. పంచాయతీరాజ్ కమీషనర్ ఆదేశానుసారం అన్ని గ్రామాలలో డిజిటల్ పేమెంట్లు (నగదు రహిత లావాదేవీలు) జరపాల్సి ఉందని ఎంపీడీవో స్పష్టం చేశారు.

మంది ఉపాధ్యాయులు జోనల్ స్థాయి అవార్డుకి ఎంపిక

విశాలాంధ్ర - రామాపురం : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 5 తేదీన కడప జడ్పీ కార్యాలయంలో కడప ఉమ్మడి జిల్లాలో జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నా థ్ రెడ్డి ఆకేపాటి ట్రస్టు ద్వారా జోనల్ స్థాయి అవార్డుకు ఉపా ధ్యాయులను ఎంపిక చేసిన ట్లు ఎంఈఓ రామ కృష్ణుడు తెలిపారు. రామాపురం మండ లం లో ఏడు మంది ఉపా ధ్యాయులకు అవా ర్డు రావడం హర్షనీయం మన్నారు బుధవా రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సరస్వతి పల్లె హెచ్‌డబ్ల్యు ఎంపీపీ పాఠశాలలో పనిచేయుచున్న సి రాణి కుమారీ మేదరపల్లె పాఠశాలలో పనిచేయు చున్న ఆర్వి సౌభాగ్య లక్ష్మి గువ్వలచెరువు ఉర్దూ పాఠశాలలో పనిచేస్తున్న పి ఇంతి యాజ్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పనిచేస్తున్న ఆనంద్ రాజు ఎంపీపీ ఎస్ నల్ల గుట్టపల్లి హెచ్‌డబ్ల్యు పాఠశాలలో పనిచేయుచున్న ఎస్ మల్ రెడ్డి ఎంపీపీ ఎస్ ఏకిల పల్లె పాఠశాలలో పనిచేస్తున్న వై నారాయణ రెడ్డి ఎంపీపీ ఎస్ కాంపల్లి హెచ్‌డబ్ల్యు పాఠశాలలో పనిచేస్తున్న మల్లేశ్వరికి అవార్డులు రావడం పట్ల మండలం లోని ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మా పొలాలు మా పేర్లమీద ఎక్కించండి సారూ

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని కోగటం రెవెన్యూలోని చిన్నపరెడ్డి పల్లెకు చెందిన బాలినేని ఆంజనేయులు, బాలినేని చిన్నయ్యలు తమ పూర్వీకులు ఇచ్చిన తమ ఆధీనంలోని పొలాలు రెవెన్యూ అధికారులు తమ పేర్ల మీద ఎక్కించాలంటూ వేడుకొంటున్నారు. సర్వే నెంబర్ 768/2, 768/3, 768/4, 769/2, 769/3 నందు తమకు వ్యవసాయ పొలాలు ఉన్నాయని వీటిని 2004వ సంవత్సరంలో ఎర్రగుడిపాడు బ్యాంకు నందు మార్టిగేజ్ చేసి ఋణం తీసుకొని నేటికీ రెన్యువల్ చేసుకుంటూనే ఉన్నామన్నారు. తమ గ్రామనికి చెందిన వేరొక వ్యక్తి తమకు చెందిన పొలాన్ని అక్రమంగా మోసపూరితంగా నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకొన్నాడని పొలాలకు సంబంధించిన అన్ని రకాల ఒరిజినల్ పత్రాలు మాదగ్గరే ఉన్నాయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దారు కార్యాల యాల చుట్టూ తిరుగుతున్నామని అధికారులు మాత్రం పొలం మీదే మీకే దక్కుతుందని చెబుతున్నారే తప్ప రెవెన్యూ రికార్డులో మాపేరు ఎక్కించడం లేదని వాపోయారు.

నూతన నగర పంచాయతీ కార్యాలయానికి ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో నగర పంచాయతీ కార్యాలయం అంచనా రూ. మూడు కోట్ల లో నిర్మాణం చేపడుతున్నారని బుధవారం నగర పంచాయతీ అధికారులు నాయకులు ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జనబిరెడ్డిరాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు తిరుపాల్‌బిరెడ్డి పరిశ్రమల శాఖ సలహాదారులు రాజోలి వీరారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు మూడు కోట్ల 75 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించనున్న నూతన నగర పంచాయతీ కార్యాలయ భవనం ఏర్పాటు. అని అన్నారుకమలాపురం నగరం అభివృద్ధికి రూ.వేల కోట్ల వెచ్చించి అభివృద్ధి పరుస్తున్నాం. తెలియజేశారు నగరంలో జరుగుతున్న పనులన్నీ పూర్తి అయితే కమలాపురం నగరం ఒక మోడల్ నగర పంచాయతీగా తయారవుతుంది. అన్నారు ఆర్‌ఓబి కి రెండు సంవత్సరాలుగా 6 సార్లు టెండర్లు పిలవడం జరిగింది. గుప్తదారులు (కాంట్రాక్టర్లు) ఎవరు రాలేదు. గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్‌ఓబిని సెంట్రల్ ఫండ్స్ ఫైనాన్స్ లో పెట్టాం త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం. అన్నారు. బైపాస్ కోసమై మొదటి విడతగా రూ.14 కోట్లలతో ల్యాండ్ అక్విజేషన్ చేయడం జరిగిందన్నారు. ల్యాండ్ అక్రిజేషన్ పూర్తయితే రూ. 58 కోట్లలతో బైపాస్ పనులు మొదలుపెడతాం. అవకాశం ఉందన్నారు. నగర పంచాయతీ కార్యాలయాన్ని ఉన్న స్థలంలోనే కట్టాలని మా పార్టీ నాయకులే కోరగా పార్టీ నాయకులకు విజ్ఞప్తి మేరకు ఉన్న స్థలంలోనే మూడు అంతస్తులతో కట్టాలని ప్లాన్ ప్రపోజల్ కూడా చేయడం జరిగిందన్నారు. 20 సెంట్లు స్థలంలో ప్లాన్ అంతా చిన్న గదులతో కూడి సరైన వెంటిలేషన్ లేక అసంతృప్తిగా ఉన్నారు. కమలాపురం టౌన్ నందు నగర పంచాయతీ భవనం కట్టేందుకు సరైన స్థలం లేక పోవడం ఒక కారణం. అన్నారుఅన్ని రకాలైన వసతులు కల్పించి నగర పంచాయతీని అభివృద్ధి పనులలో భాగంగా అన్ని రకాలైన చర్యలు తీసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో నగర చైర్పర్సన్ మోపురి మేరి మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి నగర కన్వీనర్ బాలగంగాధర్ రెడ్డి జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి నగర వైస్ చైర్మన్ మారుజోళు శ్రీనివాసరెడ్డి మహమ్మద్ సాదిక్ డిసిసి బ్యాంక్ ఉప చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి జిల్లా వర్క్ బోర్డు సభ్యుడు షాషావలి నగర కోపరేటివ్ సభ్యుడు ఫెజుల్ ఇర్ఫాన్ భాష నగర పంచాయతీ కమిషనర్ రాజశేఖర్ మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి మండల అభివృద్ధి అధికారిని జ్యోతి తహసిల్దార్ సరస్వతి స్థానిక అధికారులు వాడు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే జగన్ లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని తోట్లపల్లి గ్రామ పంచాయతీలోని పాపిరెడ్డి పల్లె గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో జగనన్న సురక్ష మెడికల్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి, ఆయన తనయుడు, శెట్టిపల్లె నాగిరెడ్డి బ్రహ్మంగారి మఠం అధ్యక్షులు, వీరనారాయణరెడ్డి స్థానిక సర్పంచ్,రాయపు రెడ్డి లక్ష్మీదేవి ఆధ్వర్యం లో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వైద్యాధికారులతో కలిసి ప్రజలకు వైద్య సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మైదుకూరు శాసన సభ్యులు, శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి గ్రామాలలో ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని మంచి ఆరోగ్యవంతంతో లక్ష్యంతోనే ప్రతి ఇంటికి వైద్య సేవలు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారుల ద్వారా గ్రామ పంచాయతీలలో వారిగా జగనన్న ఆరోగ్య సురక్ష గొప్ప పథకాన్ని ప్రారంభించి వైద్యసేవలు అందించాలని లక్ష్యంతో ముందుకు కొనసాగాలని జగనన్న సంపూర్ణ ఆరోగ్యం సురక్ష ప్రజలకు మెరుగైన సేవలను అందించడంలో గ్రామాల లో వైద్యాధికారులు రావడం అభినందనీ యమన్నారు మన గ్రామాలలోకే వైద్యాధికారులు రావడం వివిధ రకాల వైద్య సేవలు కార్యక్రమం చేపట్టడం అభినందనీ యమన్నారు గ్రామా లలో వృద్ధాప్యం లో ఉన్న ముసలివారు చిన్నారులు గర్భిణీ స్త్రీలు బాలింతలు అందరూ వైద్య సేవలను ఉపయోగించుకోవచ్చుని మంచి మందులతో ప్రజలం దరూ వీటిని సద్వినియోగం చేసుకుంటున్నారని గ్రామాలలో కూడా స్పందన వస్తుం దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, నరసిం హారెడ్డి, మండల అభివృద్ధి అధికారి, వెంగమునిరెడ్డి డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్ వైద్యాధికారులు మల్లేష్ ఝాన్సీ కృష్ణ ప్రసాద్, లక్ష్మీదేవి సంపత్ కుమార్ హెల్త్ సూపర్వైజర్లు, పుష్ప రాజ్ రమణమ్మ అంగన్వాడి సూపర్వైజర్, శారద, పంచాయతి కార్యదర్శు లు రమణ శ్రీకాంత్, సాకార పరపతి సంఘం, చైర్మన్ సుబ్బారెడ్డి సర్పంచులు, కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి, సభ్యులు, వెంకట లక్ష్మమ్మ, మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భర్త మన్యం శంకర్ రెడ్డి, రాజా నాయుడు నరసింహారెడ్డి, దుగ్గిరెడ్డి, సిద్ధారెడ్డి జోగయ్య, సుబ్బరాయుడు భాస్కర్ ఓబులరెడ్డి, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బీజేపీ, వైసీపీ
సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-వేంపల్లి: స్థానిక ఎస్టియు ఆఫీసులో జరిగిన సిపిఐ పులివెందుల ఏరియా సమితి సమా వేశంలో పాల్గొ న్న అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కడప జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర మాట్లాడుతూ... అక్టోబర్ 3వ తేదీ ఢిల్లీలో బి.జె.పి. నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం, తప్పుడు ఆదేశాల ఆధారంగా ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్, తప్పుడు సమాచారం పోలీసులకు ఇచ్చి బి.జె.పి. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న జాతీయ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టుల ఇళ్లపై, శాస్త్రవేత్తల, చరిత్రకారుల, కళాకారుల, ప్రతిపక్ష నాయకుల ఇండ్ల పై దాడులు చేసి, వారిపై క్రూరమైన "ఊపా" చట్టాన్ని ఉపయోగించారని, ఇలాంటి చట్టా లు ప్రజాస్వామ్య వ్యవస్థలో చేయకూడదని, సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పు వెలువడించినప్పటికీ, దేశభక్తులపై , ప్రజాతంత్ర వాదులపై, లౌకికవాదులపై, దళిత బహుజన మేధావులపై, వామపక్ష మేధావులపై ప్రయోగించటం భారత రాజ్యాంగ పౌరులకు ఇచ్చిన భావ ప్రకటనకు, పౌర హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను ఉల్లంగనే అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి , మోడీ లాగే సి.ఐ.డి., పోలీసులతో రాష్ట్రాన్ని పరిపాలించాలని, శాంతియుత నిరసన ఆందోళన కార్యక్రమా లను ఐ.పి.సి. 144 సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ పోలీస్ ముందస్తు నోటీసులు పేరుతో శాశ్వతంగా నిషేధిస్తున్నారని,ప్రశ్నించే గొంతుకలను ఎక్కడికక్కడ అక్రమంగా నిర్బంధించి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు, సహాయ కార్యదర్శులు భాషా, బ్రహ్మం, సభ్యులు అంజనప్ప, వేముల భాష, జకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

46వ సారి రక్తదానం చేసిన డా.సయ్యద్ అహ్మద్

విశాలాంధ్ర -సుండుపల్లె : తిరుపతి పట్టణం నందు ఒక కాన్సర్ పేషెంట్ కొరకు అత్యవసరంగా రక్తకణాలు అవసరం కాగా పేషంట్ సంబందీకులు ప్రముఖ సంఘ సేవకుడు డా.సయ్యద్ అహ్మద్ ని సంప్రదించగా తనే స్వయంగా తిరుపతి ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు వెళ్లి రక్తకణాలు దానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ఇది తన 46వ రక్తదానమని, తను ప్రతి మూడు నెలలు ఓసారి ఖచ్చితంగా రక్తదానం, ప్రతి 15 రోజులకొకసారి రక్త కణాల దానం చేస్తానని, దాని మూలంగా ఆరోగ్యం బాగా మెరుగ్గా ఉంటుం దని, రక్తంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ సమంగా ఉంటాయని పేర్కొన్నారు. యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావడం లేదని దాని మూలంగా రక్తకొరత ఎక్కువగా ఉందని ఆయన తెలిపారు. దయచేసి యువకులందరూ రక్తదానం చేస్తే అనారోగ్యం పాలవుతారు అనే భయాన్ని వదిలేసి నిశ్చింతంగా వచ్చి రక్తదానం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. తను గత 15 ఏళ్ల నుండి ఈ రక్తకొరత లేని సమాజం కోసం నిర్విరామంగా కృషి చేస్తూ వేలాది మందిని శాశ్వత రక్తదాతలుగా తయారుచేయడం జరిగిందని, ఇప్పటివరకు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ 46,000 మందికి పైగా అర్హులకు రక్తం టయానికి అందించానని, 150కు పైగా రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేశానని తను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ రవికుమార్, సంఘసేవకులు రాజేష్ పగడాల, గుల్ రీనా,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు, బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: గర్భవతులకు, బాలింతలకు, అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నపిల్లలకు మంచి నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించా లని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సంకల్ప సప్తహ పోషిత పరివార్ న్యూట్రిషన్ మేళాలో భాగంగా స్థానిక ఎంపీడీవో సభా భవనంలో నిర్వహించిన సమావేశా నికి తాసిల్దార్ ఉదయ శంకర్ రాజు ,ఎంపీడీవో వెంకటరమణారెడ్డి లతో కలిసి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 75 మంది గర్భవతులకు శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్ర మాన్ని నిర్వహించారు.అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వా డి కేంద్రాల్లో ప్రభుత్వం చేపడుతున్న సంపూర్ణ పోషణ పథకంపై అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రం పరిధిలోని ఆవరణంలో సాగుచేసిన, ఆకుకూరలు, కూరగాయలను గర్భవతులకు, బాలింతలకు వండి పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే బాలామృతం, చిక్కిలు, పాలు , గుడ్లు వంటి పౌష్టికాహారం గర్భవతులకు, బాలింతలకు ,చిన్న పిల్లలకు ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు పర్యవేక్షణ చేపడుతూ ఉండాలన్నారు. అనంతరం సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ పిల్లల బరువులు ,ఎత్తు వారి ఎదుగుదలపై కార్యకర్తలు, ఆయాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీలు శంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ, దస్తగిరి , ఉప సర్పంచ్ రాజారెడ్డి, వెంకట్రాంరెడ్డి, సూపర్వైజర్లు అరుణకుమారి, అరుణాదేవి, దాద్ బి, లక్ష్మీదేవి, హేమలత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టి అధికారం పొందిన సీఎం జగన్

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలో నిర్వహించారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపేందుకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన పరిపాలనలో ఒంటెద్దు పోకడలతో కేవలం కక్ష్య కార్పన్యాలే లక్ష్యంగా రాచరికపు పాలన చేయడం ప్రజాస్వామ్యంలో సాగదని ఇది ముఖ్యమంత్రి జగన్ గుర్తించాలని ఆయన హితవు పలికారు. తండ్రి పేరును అడ్డం పెట్టుకొని ఒక్క అవకాశం అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారాన్ని చేజిక్కిచ్చుకొని నేడు కేవలం పగ ప్రతీకారాల కోసం వ్యవస్థలను నాశనం చేస్తూ రాచరికపు పాలన అవలంబిస్తున్న జగన్ అధికారం కేవలం ఐదు సంవత్సరాలేనని శాశ్వతం కాదని అధికారం కోల్పోయిన తర్వాత ఇంతకు రెండింతలు వడ్డీతో సహా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. గతంలో పెద్దపెద్ద స్థాయిలో ఉన్న అధికారులు సైతం జగన్ ను నమ్మి జైలుకి వెళ్ళిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు కూడా జగన్ మాట విని చట్ట వ్యతిరేకంగా ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న అధికారులందరూ జైలుకెళ్ళక తప్పదన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యంత భారీ మెజారిటీతో అధికారంలోకి రాబోతోందని తప్పుడు పనులు చేసిన, తప్పుడు కేసులు బనాయించిన అధికారులు అందరూ శిక్ష అనుభవించక తప్పదన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి : డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోరి ఇంటి ముందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ భాష పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎర్రముక్కపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంత సమీపంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద గల ఖాళీ ప్రదేశ మైదానంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏపీ హెచ్ బి కాలనీ, అరవింద నగర్, మారుతి నగర్, వై ఎం. పల్లి ప్రాంతాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష 3 వ క్యాంపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజాద్ భాష మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోరి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నా రు. అనంతరం నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, నగర అధ్యక్షులు నరపు రెడ్డి సుబ్బారెడ్డి, డాక్టర్ శివా నాయక్, కార్పొరేట ర్లు సుజాత, శ్రీరంజన్ రెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, డాక్టర్లు ఐ.శివానాయక్, నగర అధ్యక్షులు డాక్టర్ సతీష్‌రెడ్డి, ఎమ్ఆర్ఓ శివరామి రెడ్డి, నాయకులు అఫ్జల్‌ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, కార్పొరేటర్లు మాధవి, సుజాత, వి. శిరీష, రామ లక్ష్మణ్ రెడ్డి, అజ్మతుల్లా ఖాన్, ఇంచార్జీ లు శ్రీరంజన్ రెడ్డి, సుబ్బారాయుడు, లక్ష్మయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు పాల్గొన్నారు.

శనగ విత్తన నమోదు ప్రారంభం

విశాలాంధ్ర - వల్లూరు : మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాల్లో శనగ విత్తన నమోదు బుధవారం నుంచి ప్రారంభించామని మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి తెలిపారు. వల్లూరు మండలానికి సంబంధించి 2460 క్వింటాల జేజి 11వ రకం శనగ విత్తనాలు మంజూరైనట్లు తెలిపారు. దీనికి సంబంధించి రైతులకు 40% సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. క్వింటా సెనగ విత్తనం ధర రూ 8100 ఉండగా సబ్సిడీ రూ 3240 ఫోను రైతు వాట్టా రూ 4860 చెల్లించాల్సి ఉంటుందన్నారు. సెనగ విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం , ఆధార్ కార్డు ,ఫోన్ నెంబర్ తో సంబంధిత రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకొని శనగ విత్తనాలు పొందాలని తెలిపారు. గతంలో ఎకరాకు 25 కేజీల చొప్పున పంపిణీ చేసేవారని ఇప్పుడు ఎకరాకు 40 కేజీల చొప్పున పంపిణీ చేస్తామని తెలిపారు. 0-0.5 ఎకరాల విస్తీర్ణం ఉన్న రైతులకు 20 కేజీల బస్తా ఒకటి, 0.5-1.0 ఎకరా విస్తరణ ఉన్న రైతులకు 20 కేజీల బస్తాలు రెండు చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల విస్తీర్ణం ఉన్న రైతులకు 200 కేజీల విత్తనాలు పంపిణీ చేస్తామని తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలోని రామ పల్లి గ్రామంలో కత్తి నరసమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలు నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలు నిర్వహించుకునే స్తోమ త లేకపోవడంతో అంబేద్కర్ సేవా సంఘం వారు అంత్యక్రియలు జరుపు కునేందుకు రూ.2000 ఆర్థిక సాయం అందించినట్లు ఆ సంస్థ అధ్యక్షు లు తంగేళ్ల గురయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆర్థిక స్తోమత లేని నిరుపేదల కుటుంబాలలో ఎవరైనా మరణించినట్లయితే మానవతా దృక్పథంతో అంత్యక్రియలకు గాను ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. సమాజ సేవకు అంబేద్కర్ సేవా సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుం దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పెంచల య్య, కోశాధికారి వెంబడి బ్రహ్మం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుంచి కృష్ణాలయంలో భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ శివార్లలో నూతనంగా వెలసిన శ్రీకృష్ణాలయంలో గురువారం నుంచి భాగవత సప్తాహం, శ్రవణ యజ్ఞం కార్యక్రమం నిర్వహించనున్నట్లు భాగవత భక్త సమాజం నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 11వ తేదీ వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. కృష్ణాలయం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు తాము ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. భక్తాదులు విశేష సంఖ్యలో పాల్గొని శ్రీవాసుదేవుడి కృపకు పాత్రులవ్వాలని వారు కోరారు.

బిటెక్ రవికి మద్దతుగా వేంపల్లె టీడీపీ సంఘీభావం

విశాలాంధ్ర- వేంపల్లె: మాజీ సీఎం చంద్ర బాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ పులివెందుల పట్టణంలో దీక్ష చేపట్టిన ఆ పార్టీ ఇన్‌చార్జి బిటెక్ రవికి మద్దతుగా వేంపల్లె టీడీపీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించిన జగన్ ప్రభుత్వం బేషరతు గా క్షమాపణ చెప్పి కేసులను వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. బిటెక్ రవికి మద్దతు తెలిపిన వారిలో మండల కన్వీ నరు రామమునిరెడ్డి, పోతిరెడ్డి శివ, చిన్న రాయుడు, కుమ్మరాంపల్లె రెడ్డె య్య, ఓబులు, ఓబయ్య, వీరన్నగట్టుల్లి భాను కిరణ్ రాయల్ ఉన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత

విశాలాంధ్ర-పులివెందుల:పట్టణంలో స్వచ్ఛతాహి సేవా కార్య క్రమంలో భాగంగా సాలిడ్‌వేస్ట్ అను అను అంశంపై నిర్వహించిన పోటీలల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. పట్టణ పరిధిలోని దాదాపు అన్ని ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఈ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ పోటీ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ప్రశంసాపత్రాలతో పాటు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : సందీప్ రెడ్డి ఆదే శాల మేరకు పోరు మామి ల్లా రేంజ్ అధికారి వేంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో వన్యప్రాణుల వారో త్సవాలు సందర్భంగా కాశినాయన మండలం వరికుంట్ల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల లో ప్రిన్సిపల్ మెర్సీ రాణి అధ్యక్షత విద్యార్థులు కి వన్యప్రాణుల సంరక్షణకు గురించి వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. వారిలో 1,2,3 వచ్చిన విద్యార్థులు కి అటవీశాఖ అధికారులు బహుమతులు అందజేశారు. అడవులు, వన్యప్రాణుల గురించి మాట్లాడి న విద్యార్థులు కి కూడా పిన్సిపల్,టీచర్ల ద్వారా బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి శ్రీ కృష్ణ, బీట్ అధికారులు దస్తగిరి, కరుణాకర్, మల్లికార్జున, కిషోర్ రెడ్డి మరియు ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది కస్తూరి భా గాంధీ బాలికల పాఠశాల టీచర్లు పాల్గొన్నారు. వివిధ రకాల 20 పండ్ల మొక్కలు అటవీశాఖ సిబ్బంది, ప్రిన్సిపాల్, టీచర్లు మరియు విద్యార్థులు కలిసి నాటారు. మొక్కలు అంది ంచి విద్యార్థులుకి బహుమతులు అందచేసి నా అటవీశాఖ వారికి స్కూల్ ప్రిన్సిపల్ మెర్సీ రాణి వారి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

హజ్ హౌస్‌కు నూతన శోభ

రూ 10 కోట్లతో పెండింగ్ పనులు, మౌలిక వసతులు కల్పన: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : హజ్ హౌస్ కు అన్నివిధాల మౌలిక వసతులు కల్పించి త్వరలో జిల్లా వాసులకు అందుబాటులోకి తెస్తామని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా అన్నారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాలులో హజ్ హౌస్ రెన్నోవేషన్ పై ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ అధికారులు, హజ్ హౌస్ కమిటీ సభ్యులతో డిప్యూటీ సిఎం అంజాద్ బాషా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... కడపలో నిర్మాణం జరిగి అసంపూర్తిగా ఉన్న హజ్ హౌస్ పూర్తి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పది కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. హజ్ హౌస్ అభివృద్ధికి ఐదు ప్యాకేజీలుగా విభజించి ఒక్కొక్క దానికి రెండు కోట్లు చొప్పున మొత్తం ఐదు ప్యాకేజీలకు పది కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ అధికారులు హజ్ హౌస్ లో చేపట్టే పనులపై ఇచ్చిన పిపిటి ప్రపోజల్ ప్రజెంటేషన్ చూడడం జరిగిందన్నారు. ఈ ఐదు ప్యాకేజీలలో మొదటి ప్యాకేజ్ నాలుగు లిఫ్ట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నా రు. రెండవ ప్యాకేజ్ లో థర్డ్ ఫ్లోర్ నుంచి ఫిఫ్త్ ఫ్లోర్ కు పెండింగ్లో ఉన్న విండోస్, షెట ర్స్, డోర్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా పక్కనే ఉన్న కెనాల్ నుంచి గ్రౌండ్ ఫ్లోర్ కు వాటర్ రాకుండా రిటైనల్ వాల్ నిర్మించడం జరుగుతుందన్నారు. అలాగే మూడవ ప్యాకేజీలో హైవే నుంచి కెనాల్ పైన బ్రిడ్జి నిర్మించి అప్రోచ్ రోడ్ ఏర్పాటు చేసి ఎంట్రన్స్ ఎగ్జిట్ గేట్లు ఏర్పాటు చేస్తామ న్నారు. అలాగే కార్లు, బైకులు, బస్సులు పార్కింగ్ చేసుకునే విధంగా విశాలమైన పార్కింగ్ ఏరియా ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నాలుగో ప్యాకేజీలో హజ్ హౌస్ చుట్టూ కాంపౌండ్ వాలు, ఇంటర్నల్ వర్క్స్ కింద ప్లంబింగ్,ఫిట్టింగ్, ఎలక్ట్రిసిటీలను ఏర్పాటు చేయబో తున్నట్లు తెలిపారు. ఐదవ ప్యాకేజీలోహజ్ హౌస్ లోపలి భాగంలో మొక్కలను పెంచి గ్రీనరి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పై ఐదు ప్యాకేజీలకు సంబం ధించి హజ్ హౌస్ కమిటీ సభ్యులు ఆమోదించినట్లు తెలిపారు త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసుకునిహజ్ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు అందరి సహకారంతో హజ్ హౌసు ను త్వరితగతిన పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇంకా అవసరమైన పనులకు శాంక్షన్ తీసుకొని మరిన్ని వసతులు కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు అలాగే నెక్స్ జరగే హజ్ హౌస్ క్యాంపులను ఇక్కడే నిర్వహించి హాజీలకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ హౌస్ కమిటీ ఈవో అబ్దుల్ ఖాదర్, హజ్ కమిటీ ఛైర్మెన్ గౌస్లాజం,ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ అధికారులు అభిషేక్ బాలా జీ, మున్సిపల్ అధికారులు, కమిటీ సభ్యులు వలీవుల హుసేని అజ్మతుల్లా అలీ అక్బర్ మజార్ అలీ ఖాన్, రిటైర్డ్ సిఈ మక్బూల్, ఇంజనీర్ మహబూబ్ పీర్ పాల్గొన్నారు.

నేడే సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : మలేరియా, డెంగు లాంటి విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని నగరపాలక సంస్థ కార్యాల యం వద్ద గురువారం నిర్వహించ తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి కే.సి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక 48వ డివిజన్ పరిధిలోని నంద్యాల నాగిరెడ్డి,బుడగ జంగం, ఏఎస్ఆర్ నగర్ కాలనీలలో సిపిఐ నాయకత్వం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విష జ్వరాల బారిన ప్రతి ఇంటిలో ఒకరు ఇద్దరూ చొప్పున పడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ వేల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తున్న దని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న సురక్ష లాంటి ప్రచార ఆర్భాట కార్యక్రమాలు తప్ప క్రింది స్థాయిలో మురికివాడల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ఎమర్జెన్సీ ప్రకటించి తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కే. మునయ్య,, లక్ష్మీనారాయణ, దస్తగిరి, తిరుపాల్,షేక్ష పాల్గొన్నారు.

వలిమా వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కుమార్తె వలిమా వివాహ వేడుకలు, బుధవారం నెల్లూరులోని కే.జీ. కే కళ్యాణ మండపంలో వలిమా వివాహ వేడుకలు అంగ రంగా వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రముఖులు పాల్గొని వివాహ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప వైఎస్ఆర్ జిల్లా నుండి సలావుద్దీన్ బంధుమిత్రులు, అభిమానులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు హాజరయ్యి పెళ్ళికొడుకు కు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

జగనన్న కాలనీలో అధ్వాన్నంగా రోడ్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని ప్రొద్దుటూరు రోడ్డు వైజంక్షన్ సమీపంలో గల జగనన్న కాలనీ రోడ్ల పరిస్థితి అధ్వాన్నం గ మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఇక్కడి రోడ్లు బురద గుంటలుగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరా యం ఏర్పడింది. బుధవారం గృహ నిర్మాణాల కాంట్రాక్టర్ మోపూరి ప్రశాంత్‌కి చెందిన ట్రాక్టర్ బురదలో కూరుకుపోయి ఒరిగిపోయింది. గృహ నిర్మాణాలకు అవసరమైన సామాగ్రిని తీసుకెళ్లే సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ట్రాక్టర్లు కూడా వెళ్లలేని రోడ్లలో గృహ నిర్మాణాల పురోగతి ఎలా సాధ్యమో సంబందిత ఉన్నతాధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది.

విషజ్వరాలపై అధికారులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఇటీవల నగరవ్యాప్తంగా విష జ్వరాలు పెరుగుతున్నా యని వాటిపైన వైద్యాధికా రులు నగరపాలక సంస్థ సాధించాలని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చేపల పుల్లయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల, డ్రైనేజీ వాటర్ వల్ల దోమల బెడద వల్ల జ్వరాలు పెరుగుతున్నాయని వాటిని కంట్రోల్ చేయాలని నగరపాలక సంస్థను ఆయన కోరారు. నగరంలోని అన్ని డివిజన్లో యుద్ధ ప్రాతిపదికన మురికి కాలువలు క్లీన్ చేయించి, పేరుకు పోకుండా చూడాలన్నారు, కాకుండా ప్రతి కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ చేయిం చాలన్నారు. మరియూ కాలువలు క్లీన్ చేపించి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ప్రజలను విష జ్వరాలనుంచి విముక్తులను చేయాలని ఆయన విన్నవించారు. నగరంలో ఏ కూడలిలో చూసినా ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు జరుగుతున్నందున ప్రజలు ట్రాఫిక్ వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన నగర కమిషనర్ గారిని కోరారు.

ప్రజలకు అందుబాటులో పాలన

విశాలాంధ్ర-కొండాపురం : వైస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజ లకు అందుబాటులోకి పాలన తీసుకవచ్చారని జమ్మలమడుగు శాసన సభ్యులు డాక్టర్ సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొండాపురం లోని రైతు భరోసా కేంద్రం-2, వైయస్అర్ విలేజ్ క్లినిక్లను అట్టహాసంగా ప్రారంభం చేశారు. ఈసందర్భంగా మొదటగా పార్టీ శ్రేణులు,పూలు చల్లుతూ,టపాసులు పేల్చి, డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేసి ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లకుండా అందరికి అందుబాటులో పాలన తెచ్చారని దీనివల్ల ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేశామని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో వైస్సార్సీపీ పార్టీ ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ మండల కన్వీనర్ చౌటిపల్లి జగదీశ్వర రెడ్డి, రాజా నరసింహారెడ్డి,పెద్దిరెడ్డి, నవజ్యోత్ రెడ్డి, లింగేశ్వరరెడ్డి,ఎంపీపీ లక్ష్మీదేవి,వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, రామాంజల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళతాం : టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రానున్న ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజల తిరస్కారం తప్ప దని గ్రహించిన జగన్ చంద్రబాబును నిర్బం ధిస్తే టీడీపీ శ్రేణులు భయపడి పారిపోతారని కుట్ర చేసి బాబును అక్రమ కేసుతో జైలు పాలు చేశారు జగన్ యత్నాలు ఫలితమివ్వ వని రెట్టించిన ఉత్సాహంతో టీడీపీ శ్రేణులు ముందుకెళ్లి బాబును ముఖ్యమంత్రిగా చేసుకుంటారని టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ స్పష్టం చేశారు. ఆయన సారధ్యంలో బుధవారం కడపలోని ఎన్టీఆర్ సర్కిల్ లో చంద్రబాబు అక్రమ అరెస్టు, నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ బెస్తలతో అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ జగన్ పిచ్చి పరాకాష్టకు చేరిందని బలహీన వర్గాలే కాక అందరిని అనగదొక్కాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జైల్లో ఉంచినా తమ నాయకుడు చంద్రబాబేనని ఆయన కడిగిన ముత్యంలా బయటికి వస్తారన్నా రు. ప్రతిపక్షాల గొంతు నొక్కాలన్న జగన్ ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టడం తథ్యమన్నా రు. జనసేనతో కలిసి రానున్న ఎన్నికలలో వైసీపీని భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆవుల వెంకటేష్, పోలి సాయి, వర్డిబోయిన రాము, నారాయణ, శ్రీను, సుబ్బయ్య, నగేష్, చిన్నప్ప తదితులున్నారు.

దాతలకు అంజన్న చిత్రపటం అందజేత

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో శాశ్వత నిత్య అన్నదాన పథకానికి విరాళం ప్రకటించిన దాతలకు స్వామివారి చిత్ర పటంతో పాటు శేష వస్త్రం, తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరం వనస్థలిపురం పరిధిలోని హుడాసాయినగర్‌కు చెందిన పుల్లగూర రామలక్ష్మమ్మ, నాగభూష ణం దంపతుల కుటుంబ సభ్యులు అన్నదాన పథకానికి బుధ వారం రూ.1,00,116లు విరాళం అందజేశారన్నారు. ఈ క్రమంలో వారిని సత్కరించి పైవాటిని అందజేసినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో చైర్మన్ రాఘవేంద్రప్రసాద్, అర్చకులు కేసరి, రాజాస్వామిలు పాల్గొన్నారు.

జీవనజ్యోతి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి:ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్థానిక జీవనజ్యోతి పాఠశాల యాజ మాన్యంపై అధికారులు చట్టపర చర్యలు తీసుకోవా లని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఇ.శరత్ కుమార్‌తో పాటు నాయకులు లీలాకృష్ణ, లోకేష్, లక్ష్మీనారా యణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కార్యాలయంలో వీరు విలేకరులతో మాట్లాడు తూ అర్హత లేని డ్రైవర్లతో వాహనాలను నడిపిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారని ఆక్షేపించారు. తక్కువ వేతనానికి లభించే డ్రైవర్లను వినియోగిస్తున్న కారణంగా ఈ పాఠశాలల వ్యాన్లు, బస్సులు ప్రమాదాలకు గురవు తున్నాయని వారు గుర్తుచేశారు. ఈకారణంగానే మంగళవారం ఎలంకూరుపల్లె-తుమ్మలపల్లె గ్రామాల మధ్య జీవనజ్యోతి పాఠశాలవ్యాన్ బోల్తా పడిందని అదృష్టవశాత్తు విద్యార్థులు స్వల్ప గాయాలతో బయట పడ్డారని గుర్తుచేశారు. పాఠశాల వాహనాలు దాదాపు అన్ని కండీషన్ లేనివేనని రవాణా శాఖాధికారులు వీటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలన్నీ సంబంధిత విద్యాశాఖాధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అధికారులు స్పందించని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

చంద్రబాబు హయాంలోనే దివ్యాంగులకు లబ్ధి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సేవలు మరువ లేనివని ఆయన పరిపాల నలో దివ్యాంగులకు అందిం చిన సేవా కార్యక్రమాలు మరువలేనివని దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ పార్టీ నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడప చిన్నచౌక్లో చంద్రబాబు విడుదల కావాలని కోరుతూ ఆపార్టీ నేతలు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. వీరికి సంఘీభావంగా ఏపీ వికలాంగుల హక్కుల పోరాట సమితి దీక్షల్లో కూర్చున్నారు. ఈసందర్భంగా శివకొండారెడ్డి మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించారన్నారు. వైకాపా పాలన ప్రభుత్వంలో ప్రతిపక్ష గొంతు వినిపిస్తే చాలని కేసు పెట్టడమే ఆనవాయితీగా మార్చుకున్నారన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నెంచిన్న సుబ్బయ్యయాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు దుర్మార్గమని ఆరోజు చీకటి రోజన్నారు. వైకాపా అధికారంలోనికి వచ్చినప్పటి నుంచి దివ్యాంగులకు ఎలాంటి మేలు జరగలేదన్నారు. చంద్రబాబు విడుదలయ్యే వరకు ఆయన వెంటే ఉంటామని స్పష్టం చేశారు. నిరసన దీక్షల్లో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దాడి శ్రీనివాసులు, తెదేపా వికలాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మాతయ్య, నాయకులు రాసయ్య, గురవయ్య, ఆంజనేయులు, ఆరీఫుల్లా, సుబ్బారావు, ఓబయ్యలతో పాటు తెదేపా నేతలు ఎంపీసురేష్, కొమ్మలపాటి, యయాదవ్, జనార్ధన్రెడ్డి, మోదినాహేబ్, కృష్ణమూర్తి, జింకాశీను, పి. శ్రీనివాసులు, గోవర్ధన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే పేదలకు సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-లింగాల: ముఖ్యమంత్రి జగన్‌తోనే పేదలకు సంపూర్ణ ఆరో గ్యం సాధ్యమని ఎంపీపీ రమాదేవి అన్నారు. లింగాల మండలం బోనాల ఉన్నత పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి జగన్ ఆరోగ్య భద్రత కల్పించాలన్న ఉద్దేశంతో అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు ఖరీదైన వైద్యం లభిస్తోందన్నారు. శిబిరంలో 403 మందికి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుష్ప, సర్పంచు అనురాధ, బోనాల ఎంపీటీసీ కల్యాణి, అంకెవానిపల్లె సర్పంచు మమత, లింగాల సర్పం చు దస్తగిరమ్మ, లింగాల ఎంపీటీసీ స్వర్ణజ్యోతి, వైసీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ సురేంద్రనాథ్, వైద్యాధికారి సుభాషిణి, లక్ష్మీప్రియ, ఆయేషా, వైద్యులు కల్యాణ్ దినకర్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ విడుదల చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ విడుదల చేయా లని ఏపీఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన మున్సిపల్ ఉపాధ్యాయుల సమావేశంలో రామాంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ లేక పై ప్రమోషన్ కు అర్హత ఉన్నప్పటికీ ఎన్నో రోజుల నుంచి ఉన్న స్థానాల్లోనే ఉద్యోగం చేస్తున్నారన్నారు. పది సంవత్సరముల నుండి బదిలీలు జరగక ఏ పాఠశాలలో ఉపాధ్యాయులు అక్కడే ఉండిపోయారన్నారు. కాబట్టి ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులకు విధివిధానాల రూపొం దించి బదిలీలు మరియు ప్రమోషన్లు జరపాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ అకౌంట్ లేవని , వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ ఉన్నత పాఠశాలను హై స్కూల్ ప్లస్ గా మార్చి ప్రమోషన్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల మురళి జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు క్రిస్టఫర్ జాన్, జిల్లా కార్యదర్శులు చంద్రశేఖర్ , అబ్దుల్ సలాం, బాలకృష్ణ, విద్యా సాగర్, శ్రీరామ్, రవి శంకర్ మరియు మున్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ప్రజల ఆరోగ్యం కొరకు ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు మండలం దొరసాని పల్లె ప్రభుత్వ హైస్కూల్ నందు నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు రాచమల్లు శివప్రసాద రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సాన బోయిన శేఖర్ యాదవ్ జడ్పీటీసీ జై స్టాది శారద రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు నెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి సర్పంచ్ ఆరవ ఈశ్వరమ్మ మునివర ఎంపీటీసీ పందిటి మెరి మరియు ప్రొద్దుటూరు మండల నాయకుడు మార్తల ఓబుల్ రెడ్డి మరియు ఉపసర్పంచ్ లక్ష్మి నారాయణ రెడ్డి వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాత కోట బాలరామి రెడ్డి పునరుద్ర రెడ్డి చినరెడ్డీ, ఎంఆర్ఓ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఐవీ నియంత్రణపై అవగాహన సమావేశం

విశాలాంధ్ర - కడప : జిల్లా ఎయిడ్స్ నియం త్రణ యూనిట్ కడప ఆధ్వర్య ములో సాతి సం స్థ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమావేశపు మంది రము నందు ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రైవేట్ పబ్లిక్ ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ ల్యాబ్ టెక్నీషన్స్ వారికి "ఎక్స్పీరియన్స్ షేరింగ్ మీటింగ్" నిర్వహించడమైనది. ఈ కార్యక్రమ ములో ముఖ్య అతిథిగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ, ప్రోగ్రాం మేనేజర్ వి వేంపల్లి భాస్కర్ మాట్లాడుతూ గర్భవతుల కు అందరికి హిప్ మరియు సిఫిలిస్ పరీక్షలు మొదటి త్రైమాసికంలో నిర్వహించాలని, 95-95-95 లక్ష్యాలను అధిగమించాలని చెప్పారు. టి వెంకటేశ్వర్లు, సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్, సాతి వారు ఏప్రిల్ నుంచి ఆగష్టు 2023 వరకు ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రైవేట్ పబ్లిక్ ప్రైవేట్ నర్సింగ్ హెూమ్‌ల యందు నిర్వహించిన హెచ్ఐవీ పరీక్షల వివరాలను ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమములో సాతి సిబ్బంది సావిత్రి, లక్ష్మి దేవి ఫీల్డ్ కోఆర్డిటర్లు, కడప జిల్లా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రైవేట్ పబ్లిక్ ప్రైవేట్ నర్సింగ్ హెూమ్ ల్యాబ్ టెక్నీషన్స్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం, ఐచర్ లారీ సీజ్

విశాలాంధ్ర - చెన్నూరు : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధ వారం ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు చెన్నూరులోని అరుంధతి నగర్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచి రవాణాకు సిద్ధం చేస్తున్న రేషన్ బియ్యా న్ని తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి సీజ్ చేసిన ట్లు పేర్కొన్నారు. 235 బస్తాల రేషన్ బియ్యాన్ని లారీని సీజ్ చేసినట్లు చెప్పారు. చెన్నూరుకు చెందిన బ్రహ్మయ్య అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని తెలిపారు.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

చిరుధాన్యాలతో 'ఆరోగ్య సిరి': కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అనేక పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలతో సమాజంలో ఆరోగ్య సిరి పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ అభిప్రాయపడ్డారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా రూ.2958.69 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏడు పరిశ్రమల యూనిట్లు, 6 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 13 సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్స్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభోత్సవం, భూమి పూజ శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఇందులో భాగంగా.. అన్నమయ్య జిల్లా పీలేరు మండలం గూడరేవులపల్లిలో రూ.4.41 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిటుకు ముఖ్యమంత్రి వర్చువల్ గా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్లో జరిగిన ఈ వర్చువల్ కార్యక్రమంలో... జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజులు పాల్గొన్నారు. వర్చువల్ కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరముగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందన్నారు. పోషక విలువలు కలిగిన చిరుధాన్యాల పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వ అనేక ప్రోత్సాహకాలు ఇచ్చి రైతులను చిరుధాన్యాల సాగు పెంచే విధంగా ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే నేడు పీలేరు నియోజకవర్గం గూడరేవులపల్లిలో రూ.4.41 కోట్ల అంచనా ఖర్చుతో సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ కు ముఖ్యమంత్రి గారు శిలాఫలకాన్ని ఆవిష్కరించారని చెప్పారు. ఈ యూనిట్ సామర్థ్యం రోజుకు ఆరు టన్నులు ఉత్పత్తి ఉంటుందని, ఈ యూనిట్ ద్వారా 20 మందికి ప్రత్యక్షంగా ఉపాధి, పరోక్షంగా మరొక 2000 మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ఈ సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా వివిధ రకాల చిరుధాన్యాల పిండి, గంజి, బేకింగ్ కుకీస్, మిల్లెట్ రేకులు, వెర్మిసెల్లి, నూడిల్స్, ఫోర్టిఫైడ్ మిల్లెట్ వంటి మంచి మార్కెట్ విలువ కలిగిన వివిధ ద్వితీయ ఉత్పత్తులను ప్రాసెస్ చేయడమే ఈ ప్లాంట్ యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. రైతులందరూ చిరుధాన్యాల సాగుపై దృష్టి పెట్టి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... మన పూర్వీకుల ఆరోగ్యాన్ని, బలాన్ని పరిశీలిస్తే... వారు కష్టపడి పని చేసేవారు, చిరుధాన్యాలను ఆహారంగా తీసుకునేవారు. ప్రస్తుత కాలంలో శారీరక కష్టం తగ్గింది. అంతేకాక నాజుకు తిండి తినడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న జనాభాతో పాటు ఆహారపు అవసరాలు పెరుగుతున్నాయి. అందుబాటులో ఉన్న వనరులు మారుతున్న వాతావరణ పరిస్థితులలో నాణ్యమైన పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పడంపై దృష్టి సారించారాన్నారు. పీలేరు నియోజకవర్గంలో చిరుధాన్యాల సాగు పెంపుకు కృషి చేస్తున్నాం. మా నియోజకవర్గానికి సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేసిన ముఖ్యమంత్రికి రైతులందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి చిరుధాన్యాలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. వ్యవసాయం దాని అనుబంధ రంగాలను బలోపేతం చేయడానికి ఒక రైతు బిడ్డగా ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆర్ బి గెల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులతో పాటు వ్యవసాయంలో రైతుకు అవసరమైన సలహాలు సూచనలు అందిస్తున్నారన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లాకు సంబంధించి పీలేరు మండలం గూడరేవులపల్లిలో రూ.4.41 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిటు శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పంటలకు రైతులకు అందిస్తున్న మద్దతు ధర ప్రచార పోస్టులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి చంద్ర నాయక్, జిల్లా మార్కెట్ కమిటీ అధికారి త్యాగరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆట పోటీ

విశాలాంధ్ర -మదనపల్లి: స్థానిక బర్మా వీధిలోని చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆంగ్ల మధ్యమ పాఠశాల నందు ఐటీ బిపి కలికిరి వారు సందర్శించి చిన్నారులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. వారికి కావాల్సిన మందులను, నిత్యావసర వస్తువులను, బట్టలను, స్నాక్స్, మరియూ అల్పాహారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటిబిపి కుటుంబసభ్యులు చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమం లో స్వీటీ రానా వందన వైష్ణవ చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు ఆనందన్ , ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ఏ. కృష్ణ చరణ్, జనరల్ సెక్రెటరీ ఏ. కవితరాణి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాబు మరియూ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు లు పాల్గొన్నారు.

టీడీపీ వినూత్న మౌన దీక్ష

విశాలాంధ్ర-రాయచోటి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరశనగా రాష్ట్ర అధినాయకత్వం పిలుపు మేరకు రాయచోటి నియోజకవర్గంలోని మండిపల్లి భవన్ లో రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వినూత్న రీతిలో నోటికి నల్లరిబ్బన్లు కట్టి మండుటెండలో మౌన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పాల్గొన్నారు.

డీలర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర -రామసముద్రం: ఎరువుల దుకాణం డీలర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందేనని మదనపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు దీక్షకుమారి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డీలర్లు వ్యవసాయ శాఖ సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షకుమారి మాట్లాడుతూ విక్రయదారులు తప్పనిసరిగా పట్టికలో ధరలు అమ్మకాలు ఉంచాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు విక్రయించుకుంటే సంబంధిత దుకాణాల లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కృష్ణవేణి ఎంపిక

విశాలాంధ్ర-పీలేరు: వాల్మీకిపురం మండలం ఎర్రగుంట్ల బావి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న అయినవోలు కృష్ణవేణి రాజంపేట పార్ల మెంట్ నియోజకవర్గ స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయ రాలుగా ఎంపిక కావడం జరిగిందని ఉన్నత అధికారులు తెలిపారు. విద్యారంగంలో ఆమె సేవలను గుర్తించి ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు .ఈనెల ఐదున అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో ఈమె ఆ అవార్డు అందుకుంటారని తెలిపారు. కృష్ణవేణి ఎంపిక పట్ల మండల విద్యాశాఖ అధికారులు, మండల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హర్షం వెలిబుచ్చారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

విశాలాంధ్ర-పీలేరు: ఆరోగ్యమే మహాభాగ్యం అని వాల్మీకిపురం ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్ అన్నారు. మండలంలోని జరా వారి పల్లి నందు జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరమని ,ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రావడం, పరీక్షలు నిర్వహించడం ఉచితంగా మందులు ఇవ్వడం ఏదైనా సమస్య ఉంటే సంబంధిత వైద్యశాలలకు పంపడం జరుగుతుందన్నారు.గ్రామంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వైద్యులు జడ్పిటిసి సభ్యురాలు నిర్మల స్థానిక సర్పంచ్ ముని భాస్కర ,రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు ,చంద్రశేఖర్, రాజబాబు ,రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పీలేరు:- వాల్మీకిపురం పంచాయతీ కార్యాలయ ఆవరణంలో బుధవారం శ్రీ శిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి వైద్యశాల వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు .కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది .115 మంది పరీక్షలు చేయించుకోగా 25 మందిని ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి వైద్యులు తిరుపతికి తీసుకెళ్లడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు ,సిబ్బందితోపాటు మాజీ జెడ్పిటిసి చింతల శివానందరెడ్డి, ఉప సర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, ఆర్బికే చైర్మన్ నీళ్ల భాస్కర్, సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జామకాయల కృష్ణమూర్తి, మాజీ సైనికులు లక్ష్మీనారాయణ ,మదన్ మోహన్ రెడ్డి, సత్య తదితరులు పాల్గొన్నారు.

నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల పరిధిలోని పొలిమేరపల్లి పంచాయతీ బిజీ రాచపల్లెలో నూతన సచివాలయాన్ని బుధవారం రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు పొలిమేరపల్లిలోని నగిరిలో రైతు భరోసా కేంద్రంతో పాటు పాలసీతలీ కేందాన్ని ప్రారంభించారు. అనంతరం పొలిమేరిపల్లె పంచాయతీలోని గ్రామాలలో గడప గడపకు కార్యక్రమాన్ని మండల కన్వీనర్ ఎం రామస్వామి రెడ్డి, పొలిమేరపల్లి సర్పంచ్,పోలిరెడ్డి రెడ్డి సుజాత శ్రీనివాస్ రెడ్డి, తో పాటు మండల నాయకులతో కలిసి చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇస్మాయిల్, మండల ఎంపీపీ రాజమ్మ, వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ, ఆకుల శ్రీనివాసులు,రవికుమార్ రెడ్డి బలరాం రాజు, మధుసూదన్ నాయుడు,సురేష్,పొలిమేరపల్లి నాయకులతోపాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర- రామసముద్రం: అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎలవ నెల్లూరు పంచా యతీ సర్పంచ్ ఉదయ శంకర్ రెడ్డి ఎంపీటీసీ పద్మ తెలిపారు. బుధవారం మండలంలోని గెలవ నెల్లూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల వద్దకు వైద్య సేవల ను తీసుకొచ్చేందుకు ఈ పథకం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు సేవ చేసేందుకు ప్రవేశ పెట్టిందని కొనియాడారు. అన్ని రకాల వైద్య సేవలు ఈ శిబిరంలో వైద్యులు అందిస్తారని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి ఎంపీడీవో నారాయణస్వామి డాక్టర్ లీల వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండూరు కృష్టారెడ్డి దొడ్డిపల్లి ఆనంద ఈశ్వర్ గెవన్న తదితరులు పాల్గొన్నారు.

ఆకేపాటి అవార్డుకు ఎంపికైన నాగబసమ్మ

విశాలాంధ్ర-గాలివీడు: ఆకెపాటి ట్రస్టు జోనల్ స్థాయి అవార్డుకు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా తాను ఎంపికైనట్లు సరిపిరాళ్ల నాగబసమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.గాలివీడు మండలం గోరాన్ చెరువు గ్రామం పెద్దపల్లి ఎంపియుపి పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న నాగబసమ్మ రామాపురం,గాలివీడు మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయు రాలిగా అంకితభావంతో విధులు నిర్వహించారు.ఆమె విద్యార్థుల పట్ల క్రమశిక్షణ,సమగ్ర అభివృద్ధి,సహ పాఠ్యాంశాలను సక్రమంగా అమలుచేయడంతో పాటు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం,మౌళిక వసతులను సమకూర్చడంలో విశిష్ట కృషి చేసినందుకు గాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ అవార్డును అక్టోబర్ 5 వ తేదీ గురువారం నాడు కడప నగరంలోని స్థానిక జిల్లాపరిషత్ కార్యాలయంలో ఆకెపాటి ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆకెపాటి అమర్నాధ్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని,షీల్డ్ అందుకొనున్నట్లు స్పష్టం చేశారు.ఆమెకు ఈ అవార్డు రావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: పేదలందరికీ మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతరాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయం-2 పరిధిలో బుధవారం జరిగిన అందరికీ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు తదితరులు ప్రతి ఇంటికి వెళ్లి స్క్రీనింగ్ టెస్టను చేయడం జరిగిందన్నారు. ఏడు రకాల వైద్య పరీక్షలు అందిస్తున్నామన్నారు. చికిత్సలు శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు అక్కడ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం అందిస్తారన్నారు. 238 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు విచిత్రంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జాషువా, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బి కామేశ్వర రావు, ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు, పంచాయతీ కార్యదర్శులు సురేష్, శ్రీదేవి, వైసిపి సీనియర్ నాయకులు నీటి సంఘం అధ్యక్షులు పంజం వేణుగోపాల్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పిరికి బలిజ కుల ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయాలి

విశాలాంధ్ర-పీలేరు: ఉమ్మడి జిల్లాలో అన్ని మండలాల్లో ఉన్న పెరిక బలిజ కులస్తులకు బి సి బి సర్టిఫికెట్లను మంజూరు చేయాలని పూల లోకనాథ్ తిరుపతి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వెనుకబడిన తరగతుల శాసనసభ కమిటీ చైర్మన్ రమేష్ యాదవ్ రాజగొల్ల బుధవారము శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ నందు వినతిపత్రం అందించడం జరిగింది. పిరికబలిజ కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా చాలా వెనుకబడి ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెరిక బలిజ కులస్తులకు బీసీ కుల సర్టిఫికెట్లను మంజూరు చేయాలని విన్నవించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరిషా కు నివేదిక పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంఘ నాయకులు, అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి స్పందన కరువు

విశాలాంధ్ర -సుండుపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తిమ్మసముద్రం గ్రామ పంచాయతీ ప్రజలు ముకం చాటేశారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి స్పందన కరువైందని స్థానిక నాయకులు గుసగుస లాడుకున్నారు. బుధవారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరయ్యే సమయానికి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు మాత్రమే సభా వేదిక ముందు ఆసీనులయ్యారు. కనీసం వైద్య సేవలు పొందేందుకు 20 మంది రోగులు కూడా ఎమ్మెల్యే హాజరయ్యే సమయానికి హాజరు కాకపోవడం కొసమెరుపు.. ఎమ్మెల్యే వెంట వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధికారులు, సిబ్బందితోనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సమావేశాన్ని ప్రారంభించి 15 నిమిషాలకే ఎమ్మెల్యే ఇతర కార్యక్రమాలు ఉన్నాయని వెను తిరగాల్సి వచ్చింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇస్మాయిల్, ఎంపీపీ రాజమ్మ, కో ఆప్షన్ కలీం భాష, తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో రామచంద్ర, డాక్టర్ సునీల్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రానికి గ్రహణం పట్టింది

విశాలాంధ్ర -మదనపల్లి: తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును స్కిల్స్ డెవలప్మెంట్ సంస్థ లో అక్రమాలు జరిగాయని నిరాధారమైన ఆరోపణలతో అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం వైసిపి ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్ట అని తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ పార్టీ రిలే నిరాహార దీక్షలో భాగంగా బుధవారం ఆయన నిరాహార దీక్షలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్ర బాబు నాయుడు ప్రపంచ స్థాయి ఆర్థిక నిపుణుల మన్ననలు పొందిన నాయకుడిగా ఆంధ్రప్రదేశ్ ప్రగతి పదంలో నడిపించారని, సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన కక్ష సాధింపు చర్యల లో భాగంగా 74 ఏళ్ల పెద్దమనిషిని రిమాండ్కు తరలించడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసముద్రానికి చెందిన కృష్ణంరాజు యాదవ్ రాజేష్ పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలందరికీ ఆరోగ్య భరోసా

విశాలాంధ్ర-గాలివీడు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని వైస్ ఎంపిపీ మిట్టపల్లి యదు భూషన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని గాలివీడు-1 సచివాలయం పరిధిలోని పెద్దూరు ఉర్దూ హైస్కూల్ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవ మ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ,గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించడం, అవసరమైనవారికి గ్రామాల్లోనే క్యాంపులు నిర్వహించి వైద్యం అందించడం, పెద్ద ఆస్పత్రులకు సిఫారుసు చేయడం లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని వెల్లడించారు. రోగులకు అక్కడికక్కడే ఈ శిబిరంలో చికిత్స అందజేస్తారని, ఆరోగ్య సలహాలు సూచనలు ఇస్తారని చెప్పారు. అవసరమైన వారిని పెద్ద ఆస్పత్రుల్లో చికిత్స కోసం సిఫారుసు చేస్తారని వెల్లడించారు. ఈకార్యక్రమంలో 310 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 60 మందిని స్పెషలిస్ట్ డాక్టర్ల వద్దకు సిఫారసు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ , మైనారిటీ నాయకులు ఎస్.ఖాదర్ మొహిద్దీన్,వైద్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష

విశాలాంధ్ర-రామాపురం : జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రామాపురం మండలం లోని రాచపల్లె గ్రామంలో వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గడప వద్దకే వైద్యంను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఐదు అంచెల్లో జరిగే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులు, పిల్లలు, యువత.. ఇలా ప్రతి ఒక్కరి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని కచ్చితంగా పరిష్కరించేలా జగనన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. నాడునేడు కింద అన్ని ప్రభుత్వ ఆస్పత్రులనుఅభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. నాలుగేళ్ల పాలనలో కేవలం వైద్యానికి రూ.3,600 కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి మాజీ ఎంపిపి గడికోట జనార్ధనరెడ్డి, జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, వైద్యాధికారి డా విజయ్ కుమార్,సింగల్ విండో అధ్యక్షులు,పెద్దిరెడ్డి, వైస్ ఎంపిపి లు రవిశంకర్ రెడ్డి, బాబు,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిశీలించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర బృందం

విశాలాంధ్ర-పీలేరు: విశాఖ ఉక్కు పరిశ్రమను ఏఐవైఎఫ్ రాష్ట్ర బృందం పరిశీలించడం జరిగింది పరిశ్రమంలోని వివిధ డిపార్ట్మెంట్లను ఏఐవైఎఫ్ జాతీయ నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబుతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు టి ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని నాడు కమ్యూనిస్టు పార్టీ నాయకులు అనేక పోరాటాలు చేసి 32 మంది యువకుల ప్రాణ త్యాగాలతో ,అనేక మంది రైతులు 25వేల ఎకరాలు భూమిని పరిశ్రమ కోసం ఇచ్చి స్థాపించుకోవడం జరిగిందన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంటును కార్పొరేట్ శక్తులైన ఆదానికి, జిందాల్ కు అప్పగించేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు అందులో భాగంగానే అనేక రకాలుగా పరిశ్రమకు రావలసిన రా మెటీరియల్‌ను నిలిపివేయడం జరిగిందన్నారు ఈ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు 965 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా రాష్ట్రంలో కేంద్రానికి గులాంగిరి చేస్తున్న అధికార ప్రతిపక్ష పార్టీలు అయిన వైఎస్ఆర్సిపి , టిడిపి, జనసేన నోరు మెదపకపోవడం శోచనీయం అని అన్నారు ప్రాంతీయ బేధాలు లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర -సుండుపల్లె: గొంతు ఎండిపోతోంది తాగునీటిని అందించి పుణ్యం కట్టుకోవాలని బుధవారం సుండుపల్లె పర్యటన సందర్భంగా వచ్చిన ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డిని పొలిమేరపల్లి గ్రామపంచాయతీ మోపాల కుంట తాటిగుంటపల్లె బెస్తపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యేను నిలదీశారు.వీధి దీపాలు లేవని, రోడ్డు సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పొలిమేరపల్లి గ్రామపంచాయతీ మిట్ట ప్రాంతం కావడం వలన బోర్లలో తాగునీరు రావడంలేదని 1020 అడుగులు బోర్లు వేసిన నీరు పడటం లేదని సర్పంచ్ సుజాతమ్మ భర్త పోలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వివరించారు. సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్నా మన్నారు. అనంతరం బూడిదగుంట రాచపల్లి లో నూతనంగా నిర్మించిన సచివాలయా న్ని ప్రారంభించారు. సచివాలయంలో మెరుగైన సేవలు అందించాలని కోరారు.

బాధిత కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పంపిణీ

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలం చిన్నగొల్లపల్లె గ్రామంలో బొల్లువాండ్ల పల్లెలో రామిశెట్టి బాలాజీ (40)మృతి బుధవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందిన విషయం తేలిసిన వెంటనే సచివాలయం సిబ్బంది సర్పంచ్ రామా జయచంద్రకు తేలపగా వారి కుటుంబానికి లక్ష రూపా య లు భీమా వర్తిస్తుందని తెలిపారు. తక్షణమే దహన క్రియలకు 10 వేల రూపాయలు మరణించిన వ్యక్తి భార్య మమతకు అందజేశారు.

రాజకీయ కక్షతో చంద్రబాబు అక్రమ అరెస్టు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జగన్ మోసంరెడ్డి ప్రభుత్వానికి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో వైసీపీకి ఓటమి తప్పదనే కారణముతోనే రాజకీయ కక్షతో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని సిపిఐ, జనసేన, టిడిపి ప్రథమ శ్రేణి నాయకులు కస్తూరి విశ్వనాథనాయుడు, కమతం నాగ రాజు, పులెల రమేష్ బాబు, మాచినేని విశ్వేశ్వర్ నాయు డు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, ఉత్తరాది శివకుమార్ తదితరులు చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ అరాచక ప్రభుత్వం పై విమర్శనాస్త్రాలు సంధించారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 22వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఒక వ్యక్తికో ఒక పార్టీ కో చెందిన విషయం కాదని ప్రజాస్వామ్యానికి వచ్చిన ముప్పుగా గుర్తించాలన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మోసంరెడ్డి పులివెందులలో ఓడిపోతామని భయంతో రాయచోటి లో పోటీ చేయడానికి దృష్టి పెట్టారన్నారు. రాబోయే ఎన్నికలలో జగన్ మో సంరెడ్డి ని గద్దె దించి గుణపాఠం చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే పవన్ కళ్యాణ్ మీద పోటీ చేయాలని సవాల్ విసిరారు.జగన్ మోసంరెడ్డి రాష్ట్ర ప్రజలనే కాదు కుటుంబ సభ్యులనే నిలువునా మోసం చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ ఏమి జరిగినా వెంటనే కలిసి ఉద్యమించాలని టిడిపి జనసేన ప్రతిన బూనారు.కట్టా గుండయ్య నాయుడు, కల్లా చలపతి, గంగరాజు వెంకటేశ్వరరాజు, యామల సిద్దేశ్వర, నాగినేని వెంకట రమణ, పోతురాజు నవీన్,పోకల మణి ,సంగరాజు రవికుమార్ రాజు, పెరుగు కిష్టయ్య నాయుడు, కావటూ రు రవీంద్ర, కొమ్మా శివ, యర్రగుండ్ల జయప్రకాష్, మద్దిన గిరినాయుడు, గాంధీ నాయుడు, బాలు ఇందిరమ్మ, సయ్యద్ మెహతాజ్ బేగం, హస్తి సుప్రజ, దుద్యాల అనితదీప్తి, జనసేన పార్టీ నాయకులు నల్లంశెట్టి యానాదయ్య, వరకూటి నాగరాజు తదితరులు నిరాహార దీక్షలో కూర్చున్నారు.

In the Court of the Junior Civil Judge: Thamballapalli
O.S.No. 115/2016
Plaintiff: Cheluru Narayana Reddy,
Defendants: Cheluru Chinna Reddeppa Reddy and Others
Summonts to Vurumundara Bayamma (D6)

To
ఊరుముందర బయమ్మ, భర్త బయ్యారెడ్డి, వరికసుపువారిపల్లి, నవాబు కోట(పోస్టు), పిటిఎం మండలం.

పై నెంబరు గల దావా రాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో భాగ పరిష్కారం కోరి దాఖలు చేసియున్నారు. కేసు విషయమై 16-10-2023 తేదిన ఉదయం 10.30 గంలకు పై కోర్టులో నేరుగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెను. మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
//కోర్టు వారి ఉత్తర్వులు//
ఎస్. హసన్‌వలి,బి.ఎ., యల్.యల్.బి., అడ్వకేట్, తంబళ్లపల్లి